Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 160 | Wednesday : 04.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :160 | బుధవారం 4 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా విభాగాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

# ఎగరని కిసాన్ డ్రోన్



- సీజన్ ముగిసినా ఒక్కటీ ఇవ్వని దుస్థితి
- 2024-25లో 875 కిసాన్ డ్రోన్స్ పంపిణీ లక్ష్యం
- గత ప్రభుత్వంలోని సీహెచ్‌సీలను పక్కనపెట్టి
- కూటమి కార్యకర్తలతో కొత్త కమిటీల నియామకం
- 17 సంస్థలు ముందుకొచ్చినా 15 తిరస్కరణ
- 2 కంపెనీలతో ఎంప్యానెల్.. అయినా పట్టాలెక్కని ప్రాజెక్టు
- తొలి ఏడాది తుస్.. మలి ఏడాదిలో రెట్టింపు టార్గెట్
- 2025-26లో ఏకంగా 1515 డ్రోన్స్ ఇవ్వాలని లక్ష్యం
- నమో డ్రోన్ దీదీ పథకాన్నీ ఖాతాలో వేసుకునే ఎత్తు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

అంతన్నారు.. ఇంతన్నారే అన్నట్టుగా ఉంది కూటమి ప్రభుత్వంలో కిసాన్ డ్రోన్ ప్రాజెక్టు పరిస్థితి. పగ్గాలు చేపట్టి ఏడాదైనా కూటమి డ్రోన్స్ ఎగరనంటున్నాయి. గతంలోనే డ్రోన్ పైలట్ల శిక్షణ ఇచ్చారు. రైతు కమిటీలను సిద్ధం చేశారు. కానీ, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంతో కిసాన్ డ్రోన్స్ అడుగు ముందుకుపడలేదు. తొలి ఏడాది విఫలమైనప్పటికీ రెండో ఏడాది రెట్టింపు టార్గెట్ పెట్టుకోవడం విస్మయానికి గురిచేస్తోంది. రైతు సేవా కేంద్రాల (పూర్వపు రైతు భరోసా కేంద్రాలు)కు అనుబంధంగా కస్టమ్ హైరింగ్ సెంటర్స్ (సీహెచ్‌సీ)కు కిసాన్ డ్రోన్స్‌ను పంపిణీ చేయాలని గత వైఎస్ జగన్ ప్రభుత్వం సంకల్పించింది. పంటల సాగు విస్తీర్ణాన్ని బట్టి 596 మండలాల్లో 1,755 ఆర్బీకేలను ఎంపిక చేసింది. యూనిట్ రూ.10 లక్షల అంచనాతో రూ.85 కోట్లు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు. డ్రోన్స్ నిర్వహణకు నలుగురు లేదా ఐదుగురు రైతులతో సీహెచ్‌సీలను సైతం ఏర్పాటు చేసి, వారిలో అర్హులైన 676 మందికి ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఏపీ సెన్సార్ అండ్ స్మార్ట్ అప్లికేషన్స్ రీసెర్చ్ ఇన్ అగ్రికల్చర్ (అప్సరా) ద్వారా పైలట్లుగా శిక్షణ ఇచ్చారు. డీజీసీఏ సర్టిఫైడ్ డ్రోన్స్ ఎంపిక, తయారీదారులతో ఎంప్యానల్ కోసం రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీని సైతం ఏర్పాటు చేశారు. సరిగ్గా.. కంపెనీ ఎంపిక సమయంలో పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం 80 శాతం సబ్సిడీపై గడిచిన రబీ సీజన్‌కు ముందుగానే కిసాన్ డ్రోన్స్ ఎగరవేస్తామంటూ గొప్పలు చెప్పింది. తొలి అసెంబ్లీ - మిగతా3లో

# త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు



- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలి
- వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం
- ఏపీ సీఎం చంద్రబాబు
- పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ
- హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులు అనుసంధానం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్టు వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. - మిగతా3లో

## జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం.. ఆరేళ్లలో తొలిసారి!

- భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటే
- కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం




## గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా భారత్



- కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- డిజిటల్ ప్రగతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వమే కారణం
- డిజిటల్ సమావేశం ఒక జాతీయ లక్ష్యమే కాదు.. అది ప్రపంచ అవసరం

# బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం

- ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నాం
- ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశాం
- ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తాం
- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై - మిగతా3లో





## ట్రంప్ ఫోన్ కాల్‌తో కాల్పుల విరమణ

- కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- ట్రంప్ ఆదేశాలను తూచా తప్పకుండా మోదీ పాటించారు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని నరేంద్ర మోదీ లొంగిపోయారు

# తెలంగాణలో పెరుగుతున్న కోవిడ్ కేసులు

- రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూంతో పాటు జిల్లాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు
- సాధారణంగా కొన్ని జాగ్రత్తలు ప్రజలు పాటించాల్సిందే
- వృద్ధులు, కోమోర్బిడిటీస్ ఉన్నవాళ్లు అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణలో ప్రస్తుతం నాలుగు యాక్టివ్ కోవిడ్ కేసులు నమోదవ్వగా.. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూంతో పాటు జిల్లాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసింది. తెలంగాణలో కోవిడ్ నియంత్రణలో ఉందని కోవిడ్ పాండమిక్ స్టేజ్ నుంచి ఎండమిక్ స్టేజ్‌కి వచ్చిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) కోవిడ్ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ కాదని ప్రకటించింది. ఇప్పుడు వైరస్ ఎక్కడైనా - మిగతా3లో

## పలమనేరు మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఐటీడీపీ శ్రీనివాసులు రెడ్డి జన్మదిన వేడుకలు



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 03:**
పలమనేరుమండల ఐటీడీపీ నాయకుడు జన్మదిన వేడుకలు మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. వారందరూ ఆశీర్వదిస్తూ ఇటు వంటి జన్మదినవేడుకలు మరెన్నో జరుపు కోవాలని మరెన్నో రాజకీయ పదవులు పొందాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు నాగరాజ రెడ్డి, జనరల్ సెక్రటరీ గంపల గణేష్, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు జగదీష్ నాయుడు, సీనియర్ నాయకులు పెద్దబ్బ, మల్లీశ్వర్ రెడ్డి, రామచంద్ర నాయుడు, ఎస్ గిరిబాబు, స్వతంత్ర బాబు, జయప్రకాష్ నాయుడు, నరేష్ రెడ్డి, హరికృష్ణ, పాపిరెడ్డి, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రను విజయవంతం చేద్దాం : ఆర్డీఓ భవాని



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 03:**
యోగాంధ్రకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని పలమనేరు ఆర్డిఓ భవాని కోరారు. మంగళవారం స్థానిక, పరిపాలన భవనంలో అధికారులతో సమావేశం జరిగింది. ఈ నెల 9న 2000 మందితో యోగాంధ్ర దినోత్సవం విజయవంతంగా జరుపు కోవాలని అన్నారు. ఈ మేరకు బోయకొండ పరిసర ప్రాంతాల్లో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో లీలా మాధవి ఎంఈఓ కేశవరెడ్డి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల దృష్టి మళ్లించడానికే వైకాపా ధర్నాల డ్రామా

**దొంగే దొంగ అన్నట్టుంది వైకాపా నేతల వ్యవహారం**
**వెన్నుపోటు... గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డిదే**
**ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం**
**85శాతం హామీలకు ఎగనామం పెట్టిన జగన్ సర్కార్**
**వైకాపా వెన్నుపోటు దినంపై పలమనేరు ఎమ్మెల్యే అమర్ ఘాటు విమర్శలు**



**పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 03:**
కుంభకోణాల నుంచి ప్రజలదృష్టిని మళ్లించడానికే వైకాపా ధర్నాల డ్రామా ఆడుతోందని పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. రేపు వైకాపా నిర్వ హించ తలపెట్టిన వెన్నుపోటుదినంపై ఆయన స్పందిస్తూ మంగళ వారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, తొలి ఏడాది10 శాతం హామీలను కూడా నెరవేర్చని జగన్ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేయడం, హాస్యాస్పదమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏడాది లోపే 70 శాతం హామీలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. తల్లిని, చెల్లిని, బీసీలను, కార్మికులను, యువతను, ఎస్సీ, ఎస్టీ, మైనరిటీ లబ్ధిదారులకు సామా జిక న్యాయానికి జగన్ వెన్నుపోటు పొడిచారన్నారు. అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డేనని.. అలాంటి వారే వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం, దొంగే దొంగ అన్నట్టు ఉంద న్నారు. వెన్నుపోటు గొడ్డలివేటు అనేవి జగన్ రెడ్డి పేటెంట్గా మారిపోయిందనీ విమర్శించారు. కూటమి పాలనలో ఏడాదిలోనే పింఛన్ల పెంపు, డీఎస్సీ నోటి ఫికేషన్, దీపం సిలిండర్ల అమలు, గ్రామీణ రోడ్ల అభివృద్ధి, మత్స్యకారులకు ఉపాధి, అన్నా క్యాంటీన్లు ప్రారంభోత్సవం, చెత్తపన్ను రద్దు, రైతులకు బకాయిల విడుదల, కేంద్ర వాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరణతో పాటు మరెన్నో కార్యక్రమాలను నిర్వహించిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. జగన్ సర్కార్ 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిందని, సంక్షేమం – అభివృద్ధి సమపాలనలో చేస్తున్ననాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. అరాచకాలు అప్పులతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైకాపా సర్కార్ నేడు అరచి గగ్గోలు పెట్టినా ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరన్నారు. ఇప్పటికైనా జగన్ అండ్ కో దుష్ప్రచారాలను, మానుకోక పోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హితవు పలికారు.

## ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడమే సీఎం సహాయ నిధి లక్ష్యం
## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 03:**
అన్నమయ్యజిల్లా పీలేరు రోడ్డు ప్రమాదాలు అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరిత్యాలు వాటి వల్ల ప్రభావితమైన బాధిత, కుటుంబాలకు సహాయం. చేయడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగ పడుతుందని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పులు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రాణాంతక వ్యాధులు దీర్ఘకాలిక జబ్బులతో బాధ పడుతున్న మధ్య తరగతి,పేద కుటుంబాలకు సహాయాన్ని అందించి, ఆదుకుంటుందని వైద్యచికిత్సకోసం కొంతమేరకు ఆర్థిక సాయం అందిస్తుందని సూచించారు. నియోజకవర్గంలో ఏఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో లక్షలఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఇబ్బందుల్లో ఉన్న ప్రజల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయ సహకారాలు అందించ డానికి తను అందరికి అందుబాటులో ఉంటానన్నారు. పీలే రునియోజకవర్గ వ్యాప్తంగా 28 మందికి గాను 30 లక్షల 80వేల 5 వందల అరవై ఏడు రూపాయలు చెక్కుల రూపంలో లబ్ధిదారుల బంధువులకు అందజేశారు.

## వృద్ధాశ్రమంలో డాక్టర్ ఏ ఎల్ విశాల్ భారతి వివాహ వార్షికోత్సవం

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 03:**




శ్రీకాళహస్తిపట్టణంలో ఉన్న బంగారమ్మ గుడి దగ్గర ఉన్నటువంటి గివింగ్ హాండ్స్ ఫౌండేషన్ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో డా. ఏ ఎల్ విశాల్, భారతి తమ వివాహ వార్షి కోత్సవాన్ని వృద్ధుల మధ్య ఆనందంగా జరుపుకున్నారు. పెళ్లిరోజు దంపతులకు వృద్ధులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహవార్షికోత్సవ సందర్భంగా వారు తమ తల్లదండ్రులతో కలిసి వృద్ధులకు విందు భోజనాలు, ఫలహారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గివింగ్ హాండ్స్ ఫౌండేశన్ ఫౌండర్ వరలక్ష్మి, ప్రెసిడెంట్ సాయి దీపిక, సిబ్బంది సరోజమ్మ,శ్రవణ్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైసిపికి లేదు
## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 03:**
కుప్పం టీడీపీకార్యాలయంలో ఏర్పాటు చేసిన, మీడియా సమావేశంలో మాట్లాడి న ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ ముని రత్నం, వెన్నుపోటు గురించి వైసీపీ నేతలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది14 ఏళ్లుగా బెయిల్ మీద ఉన్న వ్యక్తి జగన్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి, వైసీపీ పార్టీని స్థాపించారు.వైసీపీని స్థాపించిన శివకుమార్ రెడ్డిని వెన్ను పోటు పొడిచారు. సొంత తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలకు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి జగన్ సొంత బాబాయ్‌ను అతికిరాతకంగా హత్యచేశారు. ఓటు అనే పేరుతో ప్రజలు వైసీపీకి, జగన్‌కు తగిన బుద్ధిచెప్పారు. కుప్పం ప్రజలకు భరత్ వెన్నుపోటు పొడిచారు. హంద్రీ నీవా ప్రాజెక్టు పనులు 87 శాతం చంద్ర బాబు పూర్తి చేశారు.కేవలం13శాతం హం ద్రీనీవా ప్రాజెక్టు పనులుకూడా పూర్తి చేయ కుండాసెట్టింగ్ చేసి కుప్పం ప్రజలకు వెన్నుపోటు పొడిచారు. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం, అనవసర కార్యక్రమాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం, నారా చంద్రబాబు అంటే కుప్పం, కుప్పం అంటే చంద్రబాబు అని అందరూ తెలుసు కోవాలి, అన్ని వర్గాలకు వెన్ను పోటు పొడించింది, జగన్ ఎయిర్ పోర్ట్ భూముల అక్విజిషన్‌ను వైసీపీ నాయకులు అడ్డుకుంటున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని కంచర్ల శ్రీకాంత్ మీడియా ముఖాంతరంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, టిడిపి నియోజకవర్గ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న చిత్తూరు జిల్లా కానిస్టేబుల్ అన్వర్ బాష

**నిజాయితీకి నిదర్శనంగా బంగారు గొలుసును బాధితురాలికి తిరిగి**
**అందజేసిన కానిస్టేబుల్‌ను అభినందించిన**
**చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపిఎస్**
**రోడ్డుపై దొరికిన సుమారు 2 లక్షల 50 వేల రూపాయలు విలువ గల 25 గ్రాముల**
**బంగారు చైన్ ను చిత్తూరు జిల్లాఎస్పీ చే బాధితురాలికి అప్పగింత.**



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 03:**
నిన్నటి దినం 02-06-2025న మధ్యాహ్నం సుమారు 3.30 గంటలకు చిత్తూరు పట్టణము నందు గల షర్మన్ స్కూల్ కు ఎదురుగా ఉన్నటువంటి యూనియన్ బ్యాంకు నందు తన వ్యక్తిగత పనులకు వచ్చిన190 రామాపురానికి చెందిన మునిలక్ష్మి పనులను పూర్తి చేసుకొని తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో పొరపాటున ఆమె బంగారు చైన్‌ను బ్యాగ్ నందు పెట్టుకోబోయి బ్యాంక్ బయట జారవిడుచుకొని వారి గ్రామానికి వెళ్ళిపోయారు.అదే సమయంలో జిల్లా ఎస్పీ బంగ్లాలోవిధులు నిర్వహిస్తున్న అన్వర్ బాష,పీసి 516, డ్యూటీ నిమిత్తం అటుగా వెళ్తూ చైన్ ను గమనించి ఆ చైన్‌ను తీసుకొని చిత్తూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి అక్కడ ఎవరైనా ఫిర్యాదు చేసారా అని తెలుసుకొని, అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు సి.సి.కెమెరాల ద్వారా పరిశీలన జరిపి, యూనియన్ బ్యాంక్ సీసీ టీవీ ఫుటేజ్‌లో ఒక మహిళ తన గొలుసును పొరపాటున జారవిడిచినట్లు నిర్ధారించారు. మంగళవారంరోజు 03-06-2025న ఉదయం బాదితురలైన మునిలక్ష్మి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఒకటవపట్టణ ఇన్స్పెక్టర్ మహేశ్వర ఆమె చైన్ గురించి చెప్పిన వివరాల ప్రకారం ఆమెదేనని ధృవీకరించి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బాధితురాలికి ఈరోజు అప్పగించడం జరిగినది.ఈ సందర్భంగా, ఎస్పీ కానిస్టేబుల్ అన్వర్ బాషా నిజాయితీని ప్రశంసిస్తూ,"ఇలాంటి ఉత్తమ ప్రవర్తన ప్రతి పోలీసు సిబ్బందికి మార్గదర్శకంగా నిలవాలి. అన్వర్ బాషాచూపిన నిజాయితీ ఎంతో మందికి స్ఫూర్తిదాయకం" అని అభినందించారు.

## రాధాయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 03:**



తెలుగుదేశం పార్టీ కార్యకర్త రాదయ్య మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని ప్రభుత్వ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. ఎస్ఆర్ పురం మండలం పెద్ద తయ్యూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రాధయ్య అనారోగ్యంతో వారం క్రితంమృతి చెందారు మంగళవారం రాత్రి పెద్దతయ్యూరు గ్రామంలో రాధయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రాధయ్య చిత్రపటానికి నివాళుల ర్పించారు. రాధయ్యభార్య సంఘమిత్ర శకుంతల వారి కుమార్తెలను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ సతీష్ మాజీ ఎంపీటీసీ వెంకటరమణ టిడిపి నాయకులు రమేష్ నాగరాజు మధు జనసేన మండల నాయకులు చందు చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

**గుడిపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 03:**



కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం గ్రంథాలయాలు విద్యార్థులు, నిరుద్యోగులకు వరం లాంటివని లైబ్రేరియన్ సుగుణమ్మ పేర్కొన్నారు. గుడుపల్లి లైబ్రరరీలో వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతోంది. ఇందులో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. వేసవి సెలవులను వృథా చేసుకోకుండా విద్యార్థులు అవసర మైన పుస్తకాలు చదువుకోవాలని సూచించారు.

## 90 ఎం.ఎల్ బ్యాచ్ కు కాస్త దూరంగా ఉండండి అప్పుడే మీరు అభివృద్ధి చెందగలరు..

**తెలుగుదేశం పార్టీలో పార్టీ కండువాలు వేసుకొని**
**పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేసే టెర్రరిస్టులతో జాగ్రత్త**



**గంగాధర నెల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 03:**
90ఎం.ఎల్ బ్యాచ్ తొట్టి గ్యాంగ్ వీరితో కాస్త దూరంగా ఉండండి అప్పుడే మిగిలిన వారు అభివృద్ధి చెందుతారు తెలుగుదేశం పార్టీలో ఉంటూ తెలుగుదేశం కండువా వేసుకొని పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు చేసి ఒక టెర్రరిస్ట్ లాగా వ్యవహరిస్తున్నారు అలాంటి వారి ఆటలు ఇక సాగవు అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ హెచ్చరించారు నేను ఇక్కడున్న రాజేనా హాస్పిటల్‌లో ఉన్నా రాజే నేను ఎక్కడైనా రాజే.. నాకు హాస్పిటల్ ఒక కన్ను ఎమ్మెల్యే పదవి మరొకన్ను ఈ రెండు నాకు రెండు కన్నులతో సమానము,. నేను మండల పార్టీ అధ్యక్షులు ఎన్నిక విషయంలో కార్యకర్తల నాయకుల అనుసరించే మండల అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుంది కొంతమంది టెర్రరిస్టులో నా పైన మండల అధ్యక్షులు పదవికి డబ్బులు తీసుకుంటున్నానని పుకార్లు లేపుతున్నారు అలాంటిది ఎక్కడైనా డబ్బు తీసుకున్నట్టు నిరూపిస్తే ఇక్కడే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అని సవాల్ విసిరారు.. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు 90ఎంఎల్ బ్యాచ్ తొట్టి గ్యాంగ్ ఫిట్టింగ్ మాస్టర్ల దగ్గర కలవకుండా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాసు ఎస్ఆర్ పురం మండలాధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు పెనుమూరు మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు వెదురుకుప్పం మండల అధ్యక్షుడు లోకనాథరెడ్డి కార్వేటి నగర్ మండల అధ్యక్షుడు చెంగల్రాయ్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ కృష్ణం నాయుడు దేవ సుందరం రాజశేఖర్ నాయుడు కుమార్ జయరాజ్ కొత్తపల్లి టిడిపి యువ నాయకుడు సతీష్, కుప్పయ్య నాగరాజు జీవన్,ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు వైయస్సార్ పార్టీ నాయకులదే తెలుగుదేశం నేతలు
## జి విజయకుమార్, రంగినేని చెంచయ్య నాయుడు




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 03:**
శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్. రంగినేని చెంచయ్యనాయుడు ఆధ్వర్య లో పత్రికవిలేకరులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధిపథంలో ముందుకు పోతున్నామని తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు వెన్నుపోటు దినం పాటించడం సరైనది కాదని తెలిపారు. వెన్నుపోటు అనేది వైయస్సార్ పార్టీకి పెట్టిన పేరుని అది వారికే వర్తిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకట్ట రేషన్ షాపులను ప్రారంభించి ప్రజలకు ఉపయో గపడే విధంగా ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో ఎస్సీ. ఎస్టీలను అనగదొక్కి వారి నిధులు దుర్వినియోగం చేసిన ఘనత వైయస్సార్ పార్టీ నాయకులకు దక్కిందని తెలిపారు.అన్ని వర్గాలు ప్రజలకుఅనుకూలంగా. సంక్షేమపథకాలు అమలుచేసి తెలుగుదేశంపార్టీ ముందుకు పోతున్న దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి విజయ్ కుమార్. రంగినేని చెంచయ్య నాయుడు. కన్నలి ప్రతాపరెడ్డి. ఎం సుబ్బయ్య. షాకీర్ ఆలీ. గొని.షఫీ. కూలి సన్నీ డియల్.కె దిలీప్. పోలూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనృసింహ భారతిస్వామిని దుశ్శాలువాతో
## సత్కరిస్తున్న చలపతిరావు, మోహన్ రావు

**విఎం రంగా హత్యానంతరం 1988 డిసెంబర్ 27న గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఎన్టీఆర్ నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో నిమ్మరాజు పక్కనే పుండరీకాక్షుడు**
**దశ, దిశ చూపగలిగే శక్తి జర్నలిజానికే సొంతం!**
**సీనియర్ పాత్రికేయులు శ్రీ నృసింహ భారతిస్వామి**



**గుంటూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్03:**
బాధ్యత కలిగిన జర్నలిజం సమాజ శ్రేయస్సుకు ఉపకరిస్తుందని, అసలు సమాజానికి దశ, దిశ చూపగలిగే శక్తి ఒక్క జర్నలిజానికే వుందని సీనియర్ పాత్రికేయులు శ్రీ నృసింహ భారతిస్వామి అన్నారు. 1978 నుంచి రెండు దశాబ్దాల పాటు గుంటూరు నగరంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి పత్రికల్లో బ్యూరో చీఫ్‌గా పనిచేసిన చిలకలపూడి పుండరీకాక్షుడు.. 2015లో పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి శ్రీవిద్యా నృసింహభారతిస్వామి సమక్షం లో వీరు సన్యాసం స్వీకరించారు. హైద రాబాద్ శ్రీనగర్ కాలనీలో నెలకొల్పిన పుష్పగిరి పీఠానికి అధిపతి అయ్యారు. నాలుగు దశాబ్దాలకుపైగా పుష్పగిరి పీఠానికి, శ్రీవిద్యా నృసింహ భారతి స్వామికి విశేష సేవలందించారు.శ్రీనృసింహ భారతి స్వామి తనపర్యటనలో భాగంగా గుంటూరు వచ్చినపుడు, పూర్వాశ్రమంలో సమకా లీనుడైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, ఏపీయుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ.కె.మోహన్ రావుతో పాటు స్వామీజీని కలిశారు.ఈ సందర్భంగా శ్రీనృసింహభారతిస్వామి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటకాలంలో ఆంధ్ర పత్రిక, జాగృతి, కృష్ణా పత్రిక, ఆంధ్రకే సరి తదితర పత్రికలు ప్రజల పక్షాన క్రియా శీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. పుండరీకాక్షుడు ఏపీయూడబ్ల్యూజే గుంటూరుజిల్లా కార్యదర్శిగా, అధ్యక్షునిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పనిచేశారని ఈసందర్భంగా నిమ్మరాజు తెలిపారు. తరువాత తాను జిల్లా కన్వీనర్, కార్యదర్శి, అధ్యక్షునిగా, ఆపై నాలుగు దఫాలు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన సందర్భా న్ని కూడా స్వామీజీతో నిమ్మరాజు నెమరువేసుకున్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# ఎగరని కిసాన్ డ్రోన్

-మొదటిపేజీ తరువాయి

సమావేశాల్లోనే ఈ మేరకు బడాయి పోయింది. డ్రోన్ సమ్మిట్‌లో సైతం కిసాన్ డ్రోన్స్‌పై ఊదరగొట్టారు.

**లక్ష్యానికి దూరంగా..**

ఆర్‌కేవీవై%-%ఎఫ్‌పీఆర్ 2024%-%25లో సబ్సిడీ కింద రూ.80 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించింది. డీజీసీఏ ధ్రువీకరించిన హెక్సా కాప్టర్ మోడల్ డ్రోన్స్ (కనీసం 30 కేజీల బరువుతో)ను ఎంపిక చేయాలని రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీ (ఎస్‌ఎల్‌టీసీ) సిఫార్సు చేసింది. కనీసం 20 ఎకరాల విస్తీర్ణంలో పంటకు ఒకేసారి పిచికారీ చేయగల బ్యాటరీ సామర్థ్యం ఉన్నవాటిని మాత్రమే ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. 17 కంపెనీలు 23 మోడల్స్‌ను ప్రదర్శించగా, క్షేత్రస్థాయి పరిశీలనలో 15 కంపెనీలకు చెందిన 19 మోడల్స్‌ను డీజీసీఏ ప్రమాణాల సాకుతో తిరస్కరించారు. కేవలం విహంగ టెక్నాలజీస్, డ్రోగో డ్రోన్స్ కంపెనీలను ఎంపిక చేయడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు గతంలో రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేసిన సీహెచ్‌సీలను పక్కనపెట్టి కూటమి రైతుల (సాగుకు దూరంగా ఉన్నవారితో) కమిటీలు ఏర్పాటు చేశారు. 80% సబ్సిడీ అని గొప్పలు చెప్పిన ప్రభుత్వం తొలుత 100% రైతు కమిటీలే భరించాలని, యూనిట్ గ్రౌండింగ్ తర్వాత సబ్సిడీని విడతల వారీగా జమ చేస్తామని ప్రకటించడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.

**ఏడాది పాటు ఇదిగో ఇచ్చేస్తున్నాం..**

అదిగో ఇచ్చేస్తున్నామంటూ కాలయాపన తప్ప ఒక్క డ్రోన్ కూడా పొలాల్లో ఎగురవేయలేని దుస్థితిలో ఉన్న కూటమి ప్రభుత్వం ఈ ఏడాది (2025%-%26)లో భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవడం గమనార్హం.

నిరుడు 875 కిసాన్ డ్రోన్స్‌లో ఒక్కటీ ఇవ్వలేకున్నా.. ఈసారి దాదాపు రెట్టింపుగా 1,515 డ్రోన్స్ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. రైతు సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 80 శాతం సబ్సిడీపై వెయ్యి, వ్యవసాయ పట్టభద్రులకు 50 శాతం సబ్సిడీపై 75 కిసాన్ డ్రోన్లు ఇవ్వాలని సంకల్పించారు. ఇందుకోసం రూ.83.75 కోట్లు రాయితీగా ఖర్చు చేయనున్నట్టు చెబుతున్నారు.

**నమో డ్రోన్‌నూ ఖాతాలో**



వేసుకునే ఎత్తు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇప్పటికే డ్రోన్ ప్రాజెక్టు అమలులో విఫలమైంది. కొత్తగా భారీగా ఇస్తామని చెబుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నమో డ్రోన్ దీదీ' పథకంపై కన్నేసింది. దీని ద్వారా మహిళా సంఘాలకు 80 శాతం రాయితీపై ఇవ్వబోతున్న 440 డ్రోన్లను కూడా తన ఖాతాలో వేసుకునేందుకు ఎత్తు వేస్తోంది.

# తెలంగాణ ప్రతిష్ట పెంచిన అందాల పోటీలు

**హైదరాబాద్ :** దాదాపు నెల రోజుల పాటు జరిగిన మిస్ వరల్డ్ పోటీలు ముగిసాయి. రకరకాలఈవెంట్స్ లో భాగంగా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు తెలంగాణ ప్రతిష్టను పెంచాయి. బిగ్ ఫోర్ బ్యూటీ కాంటెస్ట్ లలో ( మిస్ యూనివర్స్, మిస్ ఇంటర్నేషనల్, మిస్ ఎర్త్ , మిస్ వరల్డ్ )ఒకటైన మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ముగిశాయి. నెల రోజులపాటు ప్రపంచ సుందరీమణులంతా తెలంగాణలో సందడి చేశారు. ఈ పోటీలు కేవలం అందగత్తెల ఎంపిక మాత్రమే కాకుండా, తెలంగాణ సంస్కృతి, ప్రత్యేక ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిందీ అందాల పండుగ. వివిధ సంస్కృతుల నుంచి వచ్చిన సుందరీమణుల సామాజిక సేవా కోణం ప్రదర్శితమైంది. మిస్ వరల్డ్ పోటీలకు భారత్ మూడోసారి ఆతిథ్యం ఇచ్చింది. 1996లో ఇండియన్ సిలీకాన్ వ్యాలీగా పేరుపొందిన బెంగళూరు ఆతిథ్యం ఇవ్వగా, 2024లో మన దేశ ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబయి వేదికైంది. గతేడాదే మన దేశ ఆతిథ్యం రుచి చూసిన మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ మరోసారి ఇండియాలోనే ఈ పోటీలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈదఫా అందుకు సిటీ ఆఫ్ పెరల్స్ గా ప్రపంచంలో గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరాన్ని వేదికగా ఎంచుకుంది. మే 10, 2025న ప్రారంభమైన ఈ పోటీలు నెల రోజుల పాటు సాగాయి. ఈ అతి పెద్ద అందాల సుందరాంగుల పండుగలో 108 దేశాల అందగత్తెలు మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీ పడ్డారు.మిస్ వరల్డ్ 2025 వేడుకల్లో తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నెల రోజుల పాటు సాగిన అందాల పండుగలో ప్రపంచ సుందరీమణులు తెలంగాణ పర్యాటక స్థలాలు, చారిత్రాత్మక ప్రాంతాలను సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. చార్మినార్, రామప్ప దేవాలయం, నాగార్జున సాగర్ లోని బుద్ధ వనం, యాదాద్రి దేవాలయం వంటి ప్రాంతాలను సందర్శించారు. చారిత్రాత్మక కట్టడాలను చూసి వారు అబ్బురపడ్డారు. అంతే కాకుండా నవ తెలంగాణకు నిదర్శనమైన తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, నూతన సచివాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి పర్యాటక ప్రాంతాలను, నిర్మాణాలను చూసి అచ్చెరువొందారు. అంతే కాకుండా తెలంగాణ స్థానిక కళలను వీక్షించారు. సంప్రదాయ వంటకాలను రుచి చూశారు. స్థానిక నృత్యాలను అనుసరిస్తూ వారు చిందులేశారు. దాకేవలం ర్యాంపులపై హోయలొలి కిస్తూ నడవటమే కాదు సామాజిక బాధ్యతలో తాము అంటూ నిర్వహించే బ్యూటీ విత్ ఏ పర్పస్ కాంటెస్ట్ ఈ అందాల పోటీల్లో హైలెట్ గా చెప్పవచ్చు. ఇందులో పోటీ పడ్డ అందగత్తెలందరూ సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించారు. మన దేశం నుంచి పోటీ పడ్డ నందినీ గుప్తా ప్రాజెక్ట్ ఏక్తాను ప్రదర్శించారు. దివ్యాంగుల పట్ల అవగాహన, వారి పట్ల దయ,కరుణను పెంచే ప్రాజెక్టు ఇది. అయితే ఈ పోటీలో పైప్ లైన్ ఫర్ లైఫ్ లైన్ ప్రాజెక్టును ప్రదర్శించిన



ఇండోనేషియా కాంటెస్ట్ మోనికా కెజియా సెంబరింగ్ , బ్యూటి విత్ ఏ పర్పస్ పోటీలో గెలుపొందారు. పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్య సదుపాయలను మెరుగుపర్చే ప్రాజెక్టు ఇది.మిస్ వరల్డ్ 2025లో మరో ప్రధాన ఆకర్షణ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన అందాల భామల స్పోర్ట్స్ ఛాలెంజ్ పోటీలు. ఈ ఛాలెంజ్ లో ప్రధానంగా మల్లఖంబ, యోగా, మార్షల్ ఆర్ట్స్, వంటి భారతీయ సంప్రదాయ పోటీలను నిర్వాహకులు నిర్వహించారు. వీటితోపాటు స్కేటింగ్, జిమ్నాస్టిక్, షాట్ పుట్, బ్యాట్మింటన్, ఫుట్ బాల్ షూటౌట్స్, స్ప్రింట్, జుంబా సెషన్ వంటివి నిర్వహించారు. ఈ పోటీల్లో చిన్న పిల్లల్లా వీరంతా పాల్గొని కేరింతలు కొట్టారు. ఇందులో మిస్ ఎస్టోనియా ఎలిస్ రాండ్మా గోల్డ్ మెడల్ గెల్చుకున్నారు శిల్పకళావేదికగా ప్రపంచ సుందరీమణులంతా వారి కున్న టాలెంట్స్ ను ప్రదర్శించే పోటీలో ఉత్సాహంగా పాల్గొనడం ఈ ఈవెంట్లో మరో ముఖ్య ఆకర్షణ. వీరంతా సంగీత వాయిద్యాలు వాయించడం, పాటలు పాడటం, వారి స్థానిక నృత్య రీతులను ప్రదర్శించడం వంటివి చేసి ఆకట్టుకున్నారు. అంతే కాకుండా కవిత్వం, ఉపన్యాస పోటీలు, ఏక పాత్రాభినయనం వంటి నైపుణ్యాలతో ఆకట్టుకున్నారు. చిన్న నాటికలు వేసి తమ నటనా సామర్థ్యాన్ని బయటపెట్టారు. ఇందులో మిస్ నైజిరీయ్ ఆడా ఓలువ్మి తన పాటలు, డాన్స్ లతో ఉర్రూతలూగించారు. ఇక తెలుగులో బాగా వైరల్ అయిన రాను ముంబయికి నే రాను అనే పాట పాడి, ఆఫ్రికన్- ఇండియన్ స్టైల్ లోఆ పాటకు డ్యాన్స్ చేసి వేసిన స్టెప్పులు సూపర్ డూపర్ గా ఆకట్టుకున్నాయివరల్డ్ -2025 ఫైనల్స్ పోటీల్లో మిస్ వరల్డ్ 2016 విజేత స్టెఫానీ డెల్వాలే, ఇండియన్ టీవీ ప్రజెంటర్ సచిన్ కుంభార్ తమ వాఖ్యానంతో అదరగొట్టారు. బాలీవుడ్ స్టార్స్ జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ చేసిన డ్యాన్సులు ఆహుతులను ఆలరించాయి. ఇషాన్ ఖట్టర్ ఆర్. ఆర్. ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కు వేసిన స్టెప్పులు అక్కడికి ప్రపంచ సుందరీమణులు లేచి ఆడేలా చేశాయి.మిస్ వరల్డ్ జడ్జి ప్యానెల్ లో మన భారతీయులే ఎక్కువ మంది ఉండటం విశేషంగా చెప్పాలి. ఇందులో సినీ యాక్టర్ సోనూ సూద్, రానా, నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ డా. కరీనా టర్రెల్, మిస్ వరల్డ్ ఛైర్ పర్సన్ జూలియా మెర్లీ, మిస్ వరల్డ్ 2017 మానుషి చిల్లర్, ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్, వ్యాపారవేత్త సుధారెడ్డి ఉన్నారు. ఈ వేడుకల్లోనే సోనూ సూద్ ప్రముఖ మానవతా వాదిగా ప్రత్యేక గౌరవాన్ని రానా చేతుల మీదుగా పొందారు.ఈ ఏడాది మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైంది. 1770 వజ్రాలతో 175.49 క్యారెట్ల మొత్తంలో, 18 క్యారెట్ వైట్ గోల్డ్ తో ఈ కిరీటం తయారు చేశారు. దీని విలువ మూడు కోట్లు. ప్రైజ్ మనీ 8.5 కోట్లు గా ప్రకటిం చారు. ఈ సంవత్సరం మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైన దిగా నిలిచింది.మిస్ వరల్డ్ 72 ఎడిషన్లలో గతంలో ఎన్నడూ లేనిది, తొలిసారి థాయ్‌లాండ్ ఈ కిరీటాన్ని దక్కించుకుంది. ఈ గ్రాండ్ ఫినాలేలో థాయ్ లాండ్ అందగత్తె సుచాత చాయాంగ్రి శ్రీ విజేతగా నిలిచారు. ఫస్ట్ రన్నరప్ గా ఇథియోపియాకు చెందిన హాసెట్ డెరెజె ఫస్ట్ రన్నరప్ గా నిలిచారు. ఇలా ఇథియోపియా నుంచి పోటీ పడిన ఓ సుందరీమణికి ఫస్ట్ రన్నరప్ రావడం 72 ఎడిషన్లలో ఇదే తొలిసారి. ఈ మిస్ వరల్డ్ పోటీల్లో ఇదీ ఓ హైలెట్ .

# అమల్లోకి స్లాట్ బుకింగ్ విధానం

**హైదరాబాద్ :** రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం? స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానం అమల్లోకి రానుంది. ఇందుకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.ఈ సరికొత్త విధానంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.స్లాట్ బుకింగ్ విధానంతో సత్ఫలితాలు వచ్చాయని మంత్రి పొంగులేటి చెప్పారు. పైలెట్ ప్రాజెక్ట్ గా అమలు చేసిన చోట్ల? ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయిందని? పారదర్శకంగా మెరుగైన సేవలు అందాయని చెప్పారు. 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు.ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ రెండు విడతల్లో కలిపి మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. గత పద్ధతితో పోల్చితే?. స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని పేర్కొన్నారు.అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ -ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ అందుబాటులో ఉంటుంది. ఇందుకోసం 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయి. అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుంది. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ? ఏఐ చాట్‌బాట్ - మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు.త్వరలో డెవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను తీసుకువస్తామని మంత్రి పొంగులేటి తాజాగా ప్రకటించారు. డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇందులో అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ మాడ్యూల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయని వివరించారు.ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయి. స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది.బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలుచేస్తున్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారు.

## త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలిపారు

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## తెలంగాణలో పెరుగుతున్న కోవిడ్ కేసులు

-మొదటిపేజీ తరువాయి

ఉంటుంది. కాకపోతే చాలా మైల్డ్ లక్షణాలు ఉంటాయి. సాధారణంగా కొన్ని జాగ్రత్తలు ప్రజలు పాటించాల్సిందే. వృద్ధులు, కోమోర్బిడిటీస్ ఉన్నవాళ్లు అప్రమత్తంగా ఉండాలి.. వేరియంట్ అనేది కాలంతో పాటు మారుతూ ఉంటుంది. దాని ఎఫెక్ట్ ఎలా ఉంటుందనేది ముఖ్యం. ఇప్పుడు మైల్డ్ లక్షణాలు ఉంటున్నాయి" అని రవీందర్ నాయక్ వివరించారు. ప్రజలు పానిక్ కావొద్దు. అప్రమత్తంగా ఉండాలి. జిల్లాలకు మార్గదర్శకాలు, సూచనలు పంపిస్తున్నాం, కేంద్ర ఆరోగ్య శాఖ, ఐసీఎంఆర్ గైడ్ లైన్స్ ఫాలో అవుతున్నాం. మన దగ్గర పరిస్థితి కేంద్రానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని రవీందర్ నాయక్ తెలిపారు.

## జేఈఈ అడ్వాన్సడ్ 2024- 25 పరీక్ష ఫలితాలలో ఎంజీఎం జూనియర్ కళాశాల విద్యార్థిని సత్తా

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 03:**




శ్రీకాళహస్తి దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఐఐటీలో ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన, జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో శ్రీకాళహస్తి ఎంజీఎం జూనియర్ కళాశాల విద్యార్థిని గోరంట్ల చరిష్మా హాల్ టికెట్ నెంబర్:- 256051542 ఆలిం డియాస్థాయిలో 4120 ర్యాంక్ సాధించారు. జేఈ అడ్వాన్స్ లో ర్యాంక్ సాధించిన విద్యార్థినికు ఎంజిఎంజూనియర్ కళాశాల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ పుష్పగుచ్ఛం బహుకరించి సన్మానించారు. అదేవిధంగా పై చదువులలో బాగారాణించాలని ఈ సందర్భంగా ఆశీర్వదించారు.ఎంజీఎం గ్రూప్ కళాశాల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభం నుండి ఇప్పటి వరకు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అనేక స్టేట్ ర్యాంకులు శ్రీకాళహస్తికు తీసుకురాగలిగామని అలాగే జేఈఈ మెయిన్స్ ,జేఈఈ అడ్వాన్స్‌లో అనేక ర్యాంకులు సాధించగలిగామని రాబోవు 2025-26 విద్యా సంవత్సరం నుండి నూతనంగా ఎంజీఎం ఫేస్ ప్రోగ్రాం పర్ఆల్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ప్రారంభి స్తున్నామని రాబోవు సంవత్సరంలో ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థిని, విద్యార్థులను అన్ని రకాల కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ చేసివారికి మంచి ర్యాంకులు సాధించే విధంగా తీర్చిదిద్ద గలుగుతామని ఆశి స్తున్నాము. ఎంజీఎం కళాశాల లెక్చరర్స్ కృషి, పట్టుదల కొత్త విధానాలను ఎప్పటి కప్పుడు అలవర్చుకోవడం ,స్మార్ట్ బోర్డ్ నియమించుకోవడం స్మార్ట్ పేపర్ కరెక్షన్ అలవర్చుకోవడం ద్వారా ఇలాంటి ఘన విజయాలు సాధించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం కళాశాల ఏవో మహదేవన్ మరియు కళాశాల లెక్చరర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీలక్షణాలు ఉన్నవారిని గుర్తించిగల్ల పరీక్ష నిర్వహించాలి



**సత్యవేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 03:**

టిబిలక్షణాలు ఉన్నవారిని గుర్తించి గల్ల పరీక్ష నిర్వహించాలని జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్ కోరారు. మంగళవారం సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యా ధికారి డాక్టర్ హర్షవర్ధన్ఆధ్వర్యంలో టిబి ముక్తభారత్ అభియాన్పై వందరోజులు కార్యక్రమంపై ఆయన జిల్లా టిబిఅధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా వైద్య సిబ్బందికి పలుసూచనలు ఇచ్చి అవగాహన కల్పించారు.మే 19న ప్రారంభమైన టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం ఆగస్టు 23 వరకు కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా అనుమానాస్పద టీబీ కేసులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పొగతాగేవారు, కోమా ర్బిడిటీ కండిషన్స్ ఉన్నవారు, గాలి వెలుతురు సక్రమంగాసోకని గృహసముదాయ ములో ఉండేవారిని గుర్తించి గల్లపరీక్షలు నిర్వహించాలని సూచించారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. గల్ల పరీక్షలో వ్యాధినిర్ధారణ వారికి వెంటనే వైద్య చికిత్స అందించాలన్నారు. తదనంతరం వైద్యులు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పిలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు టీబీ అంతం మనతోనే నినాదంతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసుకుప్పం ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మ ణ్యం, ఎస్టిఎల్ఎస్ బాలశివ,ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 4 నుండి రైతు సేవా కేంద్రాలలో

# వేరుశనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమం

**గుడుపల్లి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్ 03:**



కుప్పంనియోజకవర్గం గుడుపల్లి మండలం ఖరీఫ్ 2025 గాను విత్తన వేరుశనగ పంపిణీ సబ్సిడి పై అన్ని రైతుసేవా కేంద్రాలలో బయోమెట్రిక్ విధానం లో రైతులు వాళ్ళఆధార్, పట్టాదారు పాస్‌బుక్, మొబైల్ నెంబర్ తీసుకొనివెళితే రిజిస్ట్రేషన్ చేసిసీడ్ ఇవ్వడం. జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. సాధారణంగా గుడుపల్లి మండలంలో 570 హెక్టార్లలో వేరుశనగ సాగు జరుగుతుంది. దీనికి అనుగుణంగా మండలానికి 420 క్వింటాళ్లు ప్రతిపాదించారని, వేరుశనగ అన్ని రైతు సేవా కేంద్రాలలో చేరాయి అని తెలిపారు. ఒక బ్యాగు6 రకం30 కేజీల విత్తన వేరుసెనగ పూర్తిధర రూ.2790 అవుతుందని రైతుకు ఒక బ్యాగుకు 40శాతము సబ్సిడీ రూ.1116, మొత్తంగా సబ్సిడీపోను రూ.1674కు విత్తన వేరుశెనగ 30కే.జిల బ్యాగుకురైతు చెల్లించవలసి ఉంటుందన్నారు. కావున ఈ జూన్ నెల 4వతేదీ నుండిఅగరం, బెగ్గిలపల్లి, దాసమానపల్లి, గుండ్లసాగరం కనమనపల్లి కుప్పిగానపల్లి, చిన్న గొల్లపలి, యామగానపల్లి జూన్ 5వ తారీకు రోజు గుడుపల్లి, సోడిగానిపల్లి, కంచి బంధార్లపల్లి కొడతనపల్లి, పొగురుపల్లి, జూన్ 6వ తారీకు రోజు పిబివాడ, శెట్టిపల్లి, సంగనపల్లి, జూన్ 9వతారీఖున చీకటిపల్లి, ఓ. యన్‌కొత్తూరు రైతుసేవా కేంద్రాలలో రైతులకు విత్తనపంపిణీ కార్యక్రమం జరుగు తుందని తెలిపారు.అదే విధంగా కచ్చితంగా అవసరంఉన్న రైతులు మాత్రమే, వేరు శనగకాయలు ఏ సర్వేనెంబర్లు వేస్తారో చెప్పి,ఆ సర్వేనెంబర్లో తర్వాత కచ్చితంగా ఈ పంట నమోదుచేసుకోవాలి అవసరం లేకపోయినా కూడా తీసుకునేసిపంట వెయ్యనట్లయితే రైతులకు ప్రభుత్వము అందజేయు పథకాలకు అనర్హులవుతారు, కావునదయచేసి ఈ అవ కాశాన్ని అవసరమైన రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

# ఏపీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన జనసేన నాయకులు

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 03:**



తిరుపతిజిల్లా సత్యవేడునియోజకవర్గం జనసేననాయకులు మంగళవారం విజయవాడ లేపాక్షి భవనం నందు ఆంధ్ర ప్రదేశ్ కాపుకార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బరాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు, అనంతరం జనసేన నాయకులు పసుపులేటి విజయ్ కుమార్ మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ చైర్మన్ సుబ్బరాయుడుని కలవడం చాలాసంతో షకరం అలాగే సత్యవేడు నియోజకవర్గంలో కాపు ఎదుర్కొన్నటువంటి సమస్యలు పరిషితుల్ని బీసీ కార్పొరేషన్‌లోన్ విషయంలో కాపులకు న్యాయం చేయాలి, ప్రతిఒక్కరిని ఆర్థికంగా ఎదిగే విధంగా సహకరించాలి. మరియు వారి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా కాపులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలని ఆయన తెలియజేయడం జరిగింది, అనంతరం కాపు కార్పొరేషన్ చైర్మన్ సుబ్బరాయుడు నాకు ఇచ్చిన, ఈ బాధ్యతను నా స్వార్థం కోసం కాకుం డా రాష్ట్రంలో ఉన్న కాపులకు న్యాయం చేసే దశగా ముందుకు వెళ్తానని ఆయన హామీఇ వ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో, బాలము రళీ కృష్ణ, పసుపులేటి విజయ్ కుమార్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారం ధర రూ. 12,000 తగ్గుతుందా?



కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా మాట్లాడుతూ.. ప్రస్తుతం బంగారం ధర కొంతవరకు పెరుగుతున్నప్పటికీ, రాబోయే కాలంలో బంగారం ధర తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. గత కొన్ని నెలలుగా బంగారం ధర చాలా హెచ్చుతగ్గులకు లోనవుతోంది. కొన్ని రోజుల క్రితం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. ఆ తర్వాత ధరలో తగ్గుదల కనిపించింది. ప్రస్తుతం బంగారం ధర 10 గ్రాములకు 97,000 రూపాయలుగా ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే రోజుల్లో బంగారం ధర దాదాపు 12,000 రూపాయల వరకు తగ్గవచ్చు. బంగారం ధర 10 గ్రాములకు 80,000 నుండి 85,000 రూపాయల మధ్య ఉండవచ్చని చెబుతున్నారు. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా మాట్లాడుతూ.. ప్రస్తుతం బంగారం ధర కొంతవరకు పెరుగుతున్నప్పటికీ, రాబోయే కాలంలో బంగారం ధర తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఏప్రిల్-మే నెలల్లో బంగారం ధర 10 శాతం మెరుగుదల కనిపించింది. కానీ రాబోయే కాలంలో ప్రస్తుత రేటు వద్ద రూ. 12,000 తగ్గుదల కనిపించవచ్చు. బంగారం రూ. 80,000, రూ. 85,000 మధ్య ఉండవచ్చు. పాకిస్తాన్‌పై భారతదేశం ఆపరేషన్ సిందూర్ తర్వాత బంగారం ధరలు తగ్గాయి. బంగారం ధర 10 గ్రాములకు రూ. 2,000 తగ్గింది. ఇప్పుడు రాబోయే కాలంలో బంగారం మరింత చౌకగా మారవచ్చు. దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. 1. బంగారం ధరలు పెరిగినప్పుడు, మార్కెట్లో లాభాలు వస్తుంటాయి. గోల్డ్ ఇటిఎఫ్‌లు పెరిగాయి. దీనివల్ల లాభాలు ఆర్జించడానికి బంగారాన్ని అమ్మే అవకాశం ఉంటుంది. ఇది బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతుంది. 2. ప్రపంచ సంఘటనలు బంగారం ధరను ప్రభావితం చేస్తాయి. ప్రపంచ స్థాయిలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పుడల్లా బంగారం ధర పెరుగుతుంది. కానీ ప్రస్తుతం అమెరికా సుంకాలపై తన వైఖరిని మృదువుగా చేసింది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గాయి. దీని వలన బంగారం ధర తగ్గుదల ఉండవచ్చు. 3.బంగారం ధరలో ఆర్‌బిఐ ద్రవ్య విధానం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జూన్ 6న ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించే అవకాశం ఉంది. ఈ పరిస్థితి బంగారం ధరపై ప్రభావం చూపవచ్చు. ధరలో తగ్గుదల ఉండవచ్చు. 4. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వడ్డీ రేట్లను తగ్గించాలని ఫెడ్‌పై నిరంతరం ఒత్తిడి తెస్తున్నారు. ఫెడ్ రేట్లను తగ్గిస్తే బంగారానికి మద్దతు లభిస్తుంది. కానీ ప్రస్తుతం ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం లేదు. వడ్డీ రేట్లలో కోత ఉంటే బంగారం ధర తగ్గవచ్చు.

# రూ.40వేల కోట్ల ఎగుమతులకు దెబ్బ



ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలను రెట్టింపు చేయడంతో భారత ఎగుమతులు తీవ్రంగా ప్రభావితమవుతాయని ఆ రంగం పారిశ్రామిక వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోన్నాయి. స్టీల్, అల్యూమినియంపై ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు ఈ రంగాన్ని దెబ్బతీయనున్నాయని ఇంజనీరింగ్ ఎక్స్‌ఫోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఇఇపిసి) తెలిపింది. ప్రస్తుతం యుఎస్‌కు ఏడాదికి 5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.40వేల కోట్ల పైగా) విలువ చేసే స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేస్తోంది. మార్చి 18 నుంచి అమలు చేస్తోన్న 25 శాతం సుంకాలతో ఇప్పటికే గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న భారత ఎగుమతుదారులపై తాజా పెంపు మరింత ప్రతికూలతలను పెంచనుంది.”ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై 50 శాతం సుంకాన్ని యుఎస్ అమలు చేస్తే ఆ వస్తువుల ఎగుమతులు మరింత ఖరీదైనవిగా మారనున్నాయి. ఇది ఎగుమతుల తగ్గుదలకు దారి తీయవచ్చు”. అని ఇవిపిసి ఇండియా పంకజ్ చద్దా అన్నారు. మరోవైపు బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, స్టీల్‌పై ఉన్న 25 శాతం సుంకాన్ని అమెరికా మినహాయించిన విషయాన్ని చద్దా గుర్తు చేశారు. భారత్ కూడా ద్వైపాక్షిక చర్చల ద్వారా ఇలాంటి సానుకూల మినహాయింపును కోరాలని సూచించారు. అమెరికా చర్యలు భారత ఉత్పత్తిదారులు, ఎగుమతిదారుల లాభదాయకతను దెబ్బతీస్తుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) వ్యవస్థాపకుడు అజరు శ్రీవాస్తవ ఇంతక్రితం ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌పై ఈ ప్రభావం ప్రత్యక్షంగా ఉంటుందన్నారు. ఈ సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికా ఎగుమతులపై భారత్ ప్రతీకార సుంకాలను విధిస్తుందో లేదో చూడాలని అన్నారు. ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు భారత అల్యూమినియం ఇండస్టీని దెబ్బతీయనున్నాయని అల్యూమినియం అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ఆందోళన వ్యక్తం చేసింది.

## అర్ధ శతకాలతో రెచ్చిపోయిన కుర్రాళ్లు..

# తొలి అనధికారిక టెస్టు డ్రా!



ఇంగ్లండ్ గడ్డపై భారత కుర్రాళ్లు తమ తడాఖా చూపించారు. బౌలింగ్ దళం విఫలమైనా బ్యాటింగ్‌లో తమకు తిరుగులేదని చాటారు. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఇంగ్లండ్ లయన్స్ బౌలర్లను ఉతికారేస్తూ అర్ధ శతకాలతో కదం తొక్కారు. ఏకంగా టాపార్డర్లోని నలుగురు హాఫ్ సెంచరీలతో రెచ్చిపోవడంతో ఇరుజట్ల మధ్య జరిగిన మొదటి అనధికారిక టెస్టు డ్రాగా ముగిసింది. 30 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌కు ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(64), అభిమన్యు ఈశ్వరన్(68)లు శుభారంభం ఇచ్చారు. ఈ ఇద్దరు త్వరగానే ఔటైనా.. నాలుగో రోజు ధ్రువ్ జురెల్(53 నాటౌట్), నితీశ్ రెడ్డి (52 నాటౌట్)లు అజేయంగా నిలవడంతో మ్యాచ్ ఫలితం తేలకుండా డ్రా అయింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసిన భారత్.. అనంతరం ఇంగ్లండ్ లయన్స్‌ను కట్టడి చేయడంలో విఫలమైంది. బౌలర్లు తేలిపోవడంతో లయన్స్ 587 పరుగులకు ఆలౌట్ అయింది. 30 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ నాలుగో రోజు 2 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేసింది. ఓపెనింగ్ జోడీ తొలి వికెట్‌కు 123 పరుగులతో గట్టి పునాది వేయగా.. కుర్రాళ్లు ధ్రువ్ జురెల్(53 నాటౌట్), నితీశ్ రెడ్డి (52 నాటౌట్)లు ప్రత్యర్థి బౌలర్లను ఓ ఆట ఆడుకున్నారు. మూడో వికెట్‌కు వీళ్లిద్దరూ 81 రన్స్ జోడించి ఇంగ్లండ్ లయన్స్ బౌలర్లను విసిగించారు. దాంతో, మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇరుజట్ల మధ్య జూన్ 6న రెండో టెస్టు మొదలు కానుంది.

**కరుణ్ ద్విశతకంతో..**

ఐదు టెస్టుల సిరీస్ సన్నద్ధతలో ఉన్న భారత క్రికెటర్లు మొదటి అనధికార టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో చెలరేగి ఆడారు. కరుణ్ నాయర్ (204) ద్విశతకంతో కదంతొక్కగా.. సర్ఫరాజ్ ఖాన్(92), ధ్రువ్ జురెల్(94)లు వీరకొట్టుడు కొట్టారు. టెయిలెండర్స్ సైతం బ్యాట్ ఝులిపించడంతో టీమిండియా 557 పరుగులు చేసింది.

**కరుణ్ నాయర్ (204)**

అయితే.. భారత బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేకపో వడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ టామ్ హైన్స్(171) సూపర్ సెంచరీతో గట్టి పునాది వేశాడు. మిడిలార్డర్ బ్యాటర్లు మాక్స్ హోల్డెన్(101)తో పాటు మౌస్లే(113)లు శతకాలు బాదగా 587 రన్స్ చేసింది. భారత బౌలర్లలో ముకేశ్ కుమార్ మూడు, శార్దూల్ ఠాకూర్ రెండు వికెట్లు పడగొట్టారు.

## అర్ధ శతకాలతో రెచ్చిపోయిన కుర్రాళ్లు ..

## తొలి అనధికారిక టెస్టు డ్రా..!



ఇంగ్లండ్ గడ్డపై భారత కుర్రాళ్లు తమ తడాఖా చూపించారు. బౌలింగ్ దళం విఫలమైనా బ్యాటింగ్‌లో తమకు తిరుగులేదని చాటారు. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఇంగ్లండ్ లయన్స్ బౌలర్లను ఉతికారేస్తూ అర్ధ శతకాలతో కదం తొక్కారు. ఏకంగా టాపార్డర్లోని నలుగురు హాఫ్ సెంచరీలతో రెచ్చిపోవడంతో ఇరుజట్ల మధ్య జరిగిన మొదటి అనధికారిక టెస్టు డ్రాగా ముగిసింది. 30 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌కు ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(64), అభిమన్యు ఈశ్వరన్(68)లు శుభారంభం ఇచ్చారు. ఈ ఇద్దరు త్వరగానే ఔటైనా.. నాలుగో రోజు ధ్రువ్ జురెల్(53 నాటౌట్), నితీశ్ రెడ్డి (52 నాటౌట్)లు అజేయంగా నిలవడంతో మ్యాచ్ ఫలితం తేలకుండా డ్రా అయింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసిన భారత్.. అనంతరం ఇంగ్లండ్ లయన్స్‌ను కట్టడి చేయడంలో విఫలమైంది. బౌలర్లు తేలిపోవడంతో లయన్స్ 587 పరుగులకు ఆలౌట్ అయింది. 30 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ నాలుగో రోజు 2 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేసింది. ఓపెనింగ్ జోడీ తొలి వికెట్‌కు 123 పరుగులతో గట్టి పునాది వేయగా.. కుర్రాళ్లు ధ్రువ్ జురెల్(53 నాటౌట్), నితీశ్ రెడ్డి (52 నాటౌట్)లు ప్రత్యర్థి బౌలర్లను ఓ ఆట ఆడుకున్నారు. మూడో వికెట్‌కు వీళ్లిద్దరూ 81 రన్స్ జోడించి ఇంగ్లండ్ లయన్స్ బౌలర్లను విసిగించారు. దాంతో, మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇరుజట్ల మధ్య జూన్ 6న రెండో టెస్టు మొదలు కానుంది. ఐదు టెస్టుల సిరీస్ సన్నద్ధతలో ఉన్న భారత క్రికెటర్లు మొదటి అనధికార టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో చెలరేగి ఆడారు. కరుణ్ నాయర్ (204) ద్విశతకంతో కదంతొక్కగా.. సర్ఫరాజ్ ఖాన్(92), ధ్రువ్ జురెల్(94)లు వీరకొట్టుడు కొట్టారు. టెయిలెండర్స్ సైతం బ్యాట్ ఝులిపించడంతో టీమిండియా 557 పరుగులు చేసింది. అయితే.. భారత బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోవడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ టామ్ హైన్స్(171) సూపర్ సెంచరీతో గట్టి పునాది వేశాడు. మిడిలార్డర్ బ్యాటర్లు మాక్స్ హోల్డెన్(101)తో పాటు మౌస్లే(113)లు శతకాలు బాదగా 587 రన్స్ చేసింది. భారత బౌలర్లలో ముకేశ్ కుమార్ మూడు, శార్దూల్ ఠాకూర్ రెండు వికెట్లు పడగొట్టారు.

# స్పోర్ట్స్

## వెస్టిండీస్ జట్టు ప్రకటన..

## విధ్వంసకర వీరుడి రీ ఎంట్రీ



ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లకు రెండు వేర్వేరు జట్లను వెస్టిండీస్ క్రికెట్ ప్రకటించింది. గతేడాది బార్బడోస్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో గాయపడ్డ స్టార్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ తిరిగి జట్టులోకి వచ్చాడు. అతడితో పాటు మాజీ కెప్టెన్ హోల్డర్‌కు సెలక్టర్లు పిలుపునిచ్చారు. అయితే రస్సెల్ కేవలం ఇంగ్లండ్ సిరీస్‌కు మాత్రమే అందుబాటులో ఉండనున్నాడు. అదేవిధంగా సూపర్ ఫామ్‌లో ఉన్న కీస్ కార్టీ.. ఇంగ్లండ్ సిరీస్‌కు దూరంగా ఉండనున్నాడు. అతడు ఐర్లాండ్ పర్యటనకు తిరిగి జట్టులో చేరనున్నాడు. టెస్టు కెప్టెన్ రోస్టన్ ఛేజ్, స్టార్ ఓపెనర్ బ్రాండెన్ కింగ్ సైతం ఇంగ్లండ్ టూర్ తర్వాత తమ స్వదేశాలకు పయనం కానున్నారు. మరోవైపు ఈ రెండు సిరీస్‌లకు విధ్వంసకర వికెట్ కీపర్ బ్యాటర్ నికోలస్ పూరన్ దూరమయ్యాడు. అతడికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. విండీస్ జట్టు ప్రస్తుతం ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడుతోంది. ఆ తర్వాత జూన్ 6 నుండి 10 వరకు ఇంగ్లండ్-విండీస్ మధ్య మూడు టీ20ల సిరీస్ జరగనుంది. అనంతరం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనున్న కరేబియన్ జట్టు. .జూన్ 12 నుండి 15 వరకు ఆతిథ్య టీమ్‌తో మూడు టీ20లు ఆడనుంది.

**ఇంగ్లండ్‌తో టీ20లకు విండీస్ జట్టు**

షాయ్ హోప్ (కెప్టెన్), కీసీ కార్టీ, జాన్సన్ చార్లెస్, మాథ్యూ ఫోర్డ్, జైడ్ గూలీ, షిమ్రాన్ హెట్మైర్, జాసన్ హోల్డర్, అకేల్ హొసేన్, అల్జారి జోసెఫ్, ఎవిన్ లూయిస్, గుడాకేష్ మోటీ, రోవ్‌మన్ పావెల్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్

**ఐర్లాండ్‌తో టీ20లకు విండీస్ జట్టు**

షాయ్ హోప్ (కెప్టెన్), జాన్సన్ చార్లెస్, రోస్టన్ చేజ్, మాథ్యూ ఫోర్డ్, షిమ్రాన్ హెట్మైర్, జాసన్ హోల్డర్, అకేల్ హొసేన్, అల్జారి జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, గుడాకేష్ మోటీ, రోవ్‌మన్ పావెల్, ఆండ్రీ రస్సెల్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143